

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 26 జనవరి 2026 13 పేజీలు





# గెలుపు గుర్రాలకు టికెట్లు

- మున్సిపల్ ఎన్నికలపై జువ్వాడి ప్రత్యేక ఫోకస్..
- 26 వార్డులలో ఆశావాహుల పోటాపోటీ
- పెరుగుతున్న కాంగ్రెస్ రెబల్స్..
- గట్టి పోటీకి సిద్ధమైన బిఆర్ఎస్, బిజెపి

సూర్య, మెట్‌పల్లి:-

పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు సవాల్ గా మారాయి. ఈ ఎన్నికల్లో ఫలితాలే భవిష్యత్ రాజకీయాలకు ముడిపడి ఉండడంతో అధికార, ప్రతిపక్ష కీలక నేతలు వీటిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికల్లో చూసీచూడనట్లు వ్యవహరించిన చోట చేదు అనుభవాలు ఎదరవడంతో ఈ ఎన్నికల్లో మొదటి నుంచే అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ నేతలకు అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ కోరుట్ల ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిసింది. 2లో




## యదేచ్ఛగా నర్సింగపూర్ గుట్టల దోపిడి

- ప్రజా ఆస్తుల రక్షణకు కాపలా ఉంటా
- మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

సూర్య, జగిత్యాల ప్రతినిధి (వివరాలు లోపలి పేజిల్లో)

## ప్రధాన రహదారిపై మీటింగ్ లా...!

- అనుమతులేలా ఇస్తారు..?

సూర్య, తిమ్మాపూర్ (వివరాలు లోపలి పేజిల్లో)

## అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య, వేములవాడ (వివరాలు లోపలి పేజిల్లో)

## సమ్మక్క-సారలమ్మ జాతరకు

# 4 వేల ఆర్టీసీ బస్సులు

- రాష్ట్ర బీసీ,రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్
- రథసప్తమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం

సూర్య, కరీంనగర్ ప్రతినిధి 2లో






## కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు విశిష్ట గౌరవం

- ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి రాష్ట్ర స్థాయి అవార్డు

సూర్య, కరీంనగర్ ప్రతినిధి 2లో

## ఇంచార్జి కలెక్టర్‌కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

- జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ నుంచి స్వీకరణ

సూర్య, రాజన్న సిరిసిల్ల. 2లో



# గెలుపు గుర్రాలకు టికెట్లు

**సూర్య మెట్‌పల్లి:-**

పంచాయతీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాల ఊపుతో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో మరింత గట్టిగా పోరాడాలని నిర్ణయించింది. బీజేపీ పార్టీ సైతం మున్సిపల్ లో గట్టిపోటీకి రంగం సిద్ధం చేసుకుంటోంది.

### -అభ్యర్థుల ఎంపికకు కాంగ్రెస్ సర్వేలు

మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టికెట్లు ఇవ్వాలని జువ్వాడి నర్సింగరావు నిర్ణయించుకున్నట్లు సమాచారం. 26 వార్డుల్లో పార్టీ అభ్యర్థులు ఎవ్వరు గెలుస్తారో అనేది సర్వేలు చేస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ తరుపున వార్డు సభ్యులుగా గెలుపొందేందుకు స్థానిక నాయకుల మధ్య పోటాపోటీ నెలకొంది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లోనూ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులే పోటాపోటీగా తలపడ్డారు. ఈ తరహా పోటీలను మున్సిపల్ ఎన్నికల్లో నివారించడంతో పాటు, పార్టీ తరపున ఎవరిని అభ్యర్థిగా నిలబెట్టాలనే అంశంలో అభ్యర్థుల పేర్లతో సర్వేలు నిర్వహించి సర్వేలో ఎవరికి విజయవకాశాలు ఉన్నాయని తేలితే వారికి పార్టీ బీ ఫామ్ ఇవ్వాలని పార్టీ అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం.

### - కాంగ్రెస్ కు రెబల్స్ బెడద..

మున్సిపల్ ఎన్నికల్లో 26 వార్డులో కొన్ని వార్డులు మినహా అన్ని వార్డుల్లో కాంగ్రెస్ తరపున రెబల్స్ అభ్యర్థులు పోటీలో ఉండనున్నారు. అయితే కోరుట్ల కాంగ్రెస్ లో జువ్వాడి, సుజిత్ రావు, కొమిరెడ్డి మూడు వర్గాలు ఉన్నాయి. అయితే ఒక వర్గానికి జువ్వాడి నాయకత్వం



వహిస్తున్నారు. ఆయన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గా ఉండగా పార్టీ బీ ఫామ్ లు కూడా జువ్వాడే ఇవ్వనున్నారు. జువ్వాడి తో కొమిరెడ్డి వర్గం సన్నిహితంగా ఉంటూ వారి వర్గానికి చెందిన ఆశావహులకు టికెట్ ఆశిస్తున్నారు. సుజిత్ రావు వర్గానికి చెందిన వారు కూడా పార్టీ నుండి టికెట్ ఆశిస్తుండగా వర్గ పోరుతో వారికి టికెట్ దక్కకపోవచ్చు అనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. బీ ఫామ్ ల పంపిణీ తన చేతిలో లేదని తన వర్గానికి చెందిన ఆశావాహులకు సుజిత్ రావు తెలిపినట్లు సమాచారం టికెట్ ఆశించిన రాకపోతే ఈ మూడు వర్గాలకు చెందిన ఆశావాహులు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు మెట్?పల్లి మున్సిపల్ లో రెబల్స్ బెడద తప్పేటట్లు లేదనే కనిపిస్తుంది. బుజ్జగింపులు చేసిన ఆశావాహులు పోటీ నుంచి తప్పుకునేటట్లు లేదనే కనిపిస్తుంది. అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికలు సవాల్ గా చెప్పవచ్చు.

### - గట్టి పోటీకి బీఆర్ఎస్ రెడీ..

పంచాయతీ ఎన్నికల్లో సంతృప్తికర ఫలితాలు సాధించిన బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే మెట్?పల్లి మున్సిపల్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల బాకీ కార్డులతో ఇంటింటికి ప్రచారం ప్రారంభించింది. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మున్సిపల్ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గెలిచే అభ్యర్థులకే బీఆర్ఎస్ టికెట్లు ఇచ్చేందుకు అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు.

### - బీజేపీ సైతం పోటీకి సిద్ధం..

మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ సైతం పోటీకి సిద్ధమవుతుంది. అన్ని వార్డులలో పోటీ చేసేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆయా వార్డుల్లో అభ్యర్థుల ఎంపిక కూడా పూర్తియింది. కొన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీకి బీజేపీ గట్టి పోటీకూడా ఇవ్వనుంది. అయితే ఈ ఎన్నికల్లో ఎలాగైనా మున్సిపల్ లో జెండా ఎగరవేయాలనే ఉద్దేశంతో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, కోరుట్ల నియోజకవర్గ నాయకుడు డాక్టర్ చిట్నేని రఘు లు బలమైన అభ్యర్థులను బరిలో నిలిపేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

# సమ్మక్క-సారలమ్మ జాతరకు 4 వేల ఆర్టీసీ బస్సులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా, కరీంనగర్ పాత మార్కెట్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథసప్తమి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సూర్యప్రభ వాహన సేవలో రాష్ట్ర బీసీ,రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని, రాజకీయాలకు అతీతంగా ఈ ఉత్సవాలు



నిర్వహించబడుతున్నాయని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం, దాతల సహకారంతో పూజలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అనంతరం సమ్మక్క--సారలమ్మ జాతర ఏర్పాట్లపై మాట్లాడుతూ, జాతర 28 నుంచి 31 వరకు కొనసాగుతుందని, రవాణా శాఖ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఉత్తర తెలంగాణలోని కరీంనగర్, వరంగల్, నిజామా బాద్, ఆదిలాబాద్ జిల్లాల్లోని 51 కేంద్రాల నుంచి బస్సులు ఏర్పాటు చేశామని, జాతర కోసం 4 వేల ఆర్టీసీ బస్సులు నడుపుతు న్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని, గద్దెల వరకు బస్సులు వెళ్లే అవకాశం కల్పించామని భక్తులకు సూచించారు. జాతరకు వచ్చే పిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు పోలీస్ శాఖ క్యూఆర్ కోడ్ విధానం తీసుకొచ్చిందని, అందరూ వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై మాట్లాడుతూ ప్రభుత్వం ఎవరిపై కక్షపూరితంగా



వ్యవహరించడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లలో ప్రభుత్వం, పజాప్రతినిధుల ప్రమేయం ఉండదని, అభ్యర్థుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో అందరూ సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్తో పాటు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా వాకర్స్‌కు క్రీడలు

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ పట్టణంలోని వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడా పోటీలు సభ్యులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులకు పరుగు పందెం, షార్ట్ పుట్, టగ్ ఆఫ్ వార్ తదితర ఆటలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమురవెల్లి హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎండి. మతిన్ లు మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా క్రీడలను నిర్వహించాలని, వారిలో క్రీడా స్ఫూర్తిని నింపడానికి దోహదపడతాయన్నారు. ప్రతి ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా వాకర్స్ కు క్రీడలను నిర్వహించి వారిలో క్రీడల పట్ల ఆసక్తి పెంచుతామని అన్నారు. ఈ క్రీడలను రిటైర్డ్ పిడి లు కొన్ని రాజిరెడ్డి, సొల్లు సారయ్య లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, పాక సతీష్, ఆకుల సదానందం, కిరణ్ కుమార్, కాయిత రాములు, సృజన్, బుసారపు శంకర్, సుధాకర్, సారయ్య, సదానందం, వెంకటరాజశీ, ప్రభాకర్, మాధవ రావు, నరసింహా చారి, రమేష్, సాదుల రవీందర్, ప్రకాష్, జన్నయ్య తదితరులు పాల్గొన్నారు.






# కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు విశిష్ట గౌరవం

### - ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి రాష్ట్ర స్థాయి అవార్డు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి వేడుకల్లో కరీంనగర్ జిల్లాకు మరో విశిష్ట గౌరవం దక్కింది. ఎన్నికల నిర్వహణలో వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగంలో చేసిన ఉత్తమ కృషికి గాను కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్ దిశా నిర్దేశంలో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, పారదర్శకతతో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టడం ఈ అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచాయి. అలాగే, వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం విశేషంగా కృషి చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, "జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైంది" అని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్క అధికారికి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షిత సిబ్బందితో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించగల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని అధికారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఇంచార్జి కలెక్టర్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

### - జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ నుంచి స్వీకరణ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**




ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందజేశారు. గరిమ అగ్రవాల్ గతంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక శాసనసభ నియోజకవర్గానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ గా పనిచేసిన సమయంలో, ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా లిమై ఇండియా.. మై ఓట్‌లి అనే థీమ్ తో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆదివారం వేడుకలు నిర్వహించి, ఉత్తమ సేవలు అందించిన జిల్లా కలెక్టర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ)లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఈఓ సుదర్శన్ రెడ్డి నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ లిబెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డులి అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించి అవార్డు పొందిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు జిల్లా అధికారులు, యంత్రాంగం శుభాకాంక్షలు తెలియజేశారు.

# వీణవంకలో కారు బీభత్సం...

**సూర్య, వీణవంక:**



వీణవంక మండలంలోని చల్లూరు గ్రామం - ఎలబాక రోడ్డుపై ఆదివారం ఒక కారు హల్?చల్ చేసింది. అతి వేగంతో వచ్చిన ఆల్టో కారు అదుపు తప్పి ఒక బైక్?ను ఢీకొట్టి, ఆపై రోడ్డు పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టి ఆగిపోయింది. కారు నడుపుతున్న వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు గమనించారు. మత్తులో వాహనంపై నియంత్రణ కోల్పోవడమే ప్రమాదానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. కారు బైక్?ను ఢీకొట్టినప్పటికీ, అదృష్టవశాత్తూ ఎవరికీ ప్రాణాపాయం జరగలేదు. పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే వీణవంక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గురైన వాహనాలను పరిశీలించి, కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

# జగిత్యాల

సోమవారం 26 జనవరి 2026 4


# కొండగట్టు ఈవోను విధుల నుండి తొలగించాలి

**- భారత్ సురక్ష సమితి నాయకుల డిమాండ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




హిందూ మతానికి మూల స్తంభాలుగా, భక్తునికి భగవంతునికి మధ్య వారిదిగా ఉండి ఆలయ సాంప్రదాయాలను కాపాడే అర్చకులపై కొండ గట్టు ఈవో శ్రీకాంత్ రావు అమర్యాదగా ప్రవర్తించడం సరికాదని, ఈఓ ను తక్షణమే విధుల నుంచి తొలగించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని భారత్ సురక్ష సమితి నాయకులు డిమాండ్ చేశారు. భారత్ సురక్ష సమితి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు సామాజిక సమరసతా వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్ సురక్ష సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాయవాది అక్కినపల్లి కాశీనాథం మాట్లాడుతూ తాను ఒక ప్రభుత్వ ఉద్యోగినని మరిచిపోయి గత రెండు మూడు నెలలుగా అర్చకులను మిగతా ఆలయ సిబ్బందిని కూడా దూషిస్తూ మానసికంగా వేధిస్తూ ఒక నియంత లాగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. ప్రశాంతమైన వాతావరణంలో దైవదర్శనాన్ని కల్పించే అర్చకులు ఇలాంటి చర్యల వల్ల మానసిక ఇబ్బందులకు గురైతే అది సామాన్య భక్తుల మీద కూడా ప్రభావం పడుతుందని అన్నారు. హిందూ ధర్మంలో ఆలయంలో ఉండే భగవంతుని ఏ విధంగా పూజిస్తామో అదేవిధంగా అర్చకులు పూజారులను కూడా దైవ స్వరూపాలుగానే భావిస్తారని అలాంటి వీరి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం అంటే హిందువుల భక్తుల మనోభావాలను కించపరచడమేనని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు, కొత్తకొండ బాలన్న, కె ఆర్ కృష్ణ, నరేందుల శ్రీనివాస్, సిరిపురం గంగారం, బాసెట్టి దుబ్బరాజం తదితరులు పాల్గొన్నారు

## ఓటు అనే ఆయుధంతో దేశాన్ని మార్చవచ్చు

**- సర్పంచ్ జ్యోత్స్న**

**- 18 సం"నిండిన ప్రతి ఒక్కరు అప్లే చేసుకోవాలి**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న-అరుణ్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18సం" నిండిన ప్రతి ఒక్క యువతి యువకులు అప్లే చేసుకోవాలని అన్నారు ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో దేశాన్ని మార్చే హక్కు భారత రాజ్యాంగం కలిపించింది అని అన్నారు,ఓటు హక్కు ద్వారా మన తలరాత మనమే మార్చుకోవచ్చు అని అన్నారు ఓటును అమ్ముకోవడం నేరం అని అన్నారు,ఓటు కోసం ప్రలోభాలకు గురికావద్దు అన్నారు నిస్వార్థంగా ఉయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ఉప సర్పంచ్ జక్కుల నరేష్, ఏఎంసి వైస్ చైర్మన్ లక్ష్మణ్,వార్డు సభ్యులు భగవంతం,సంజీవ్ గోరె మీయా,నవీన్,మహిళ సంఘం అధ్యక్షురాలు కళ,గ్రామపెద్దలు గడ్డం దేవయ్య, లింబాద్రి,ఎల్లం తిరుపతి దేవయ్య శేఖర్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వారసంత ప్రారంభం

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని పైడి మడుగు గ్రామంలో ఆదివారం వారసంత ప్రారంభించారు గతంలో ఎప్పుడు లేనటువంటి వారసంతను గ్రామస్తుల సహకారంతో సర్పంచ్ బడుగు భూమేశ్వర్ ప్రారంభించారు. ప్రతి ఆదివారం వారసంత నిర్వహిస్తామని ఈ వారసంతలో కూరగాయలు ఇతర వ్యాపార వాణిజ్య సముదాయాలలో తక్కువ రేటుకు అమ్మకాలు ఉంటాయని రైతులు ఇతర ప్రాంతాలకు వెళ్లి కూరగాయలు ఇతర వస్తువులను అమ్మడం కోసం కాకుండా స్వగ్రామంలో అందిస్తే వారికి గిట్టుబాటు అవుతుందని అలాగే ప్రజలకు కూడా సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. వారసంత నిర్వహించే షాపు యజమానులు గ్రామానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ కు సన్మానం

**సూర్య జగిత్యాల అర్బన్**




మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల వసతి గృహ తెలంగాణ జాయింట్ సెక్రటరీ జివి శ్యామ్ ప్రసాద్ లాల్ కలెక్టర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆదివారం కరీంనగర్ ఫిలిం భవన్ లో కళా సాహితీ మిత్ర బృందం ఏర్పాటు చేసిన ఆత్మీయా అభినందన సభలో జగిత్యాల కు చెందిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు శాలువా పూల గుచ్ఛం తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. కల్వకుంట్ల రామకృష్ణ, కొత్త అనిల్ కుమార్, మండలోజు ప్రసాద్, కాసు మహేందర్ రాజు, అన్నవరం దేవేందర్, నంది శ్రీనివాస్, కాండురీ వెంకటేశ్వర్, గాజోజు నాగభూషణం, మాడిశెట్టి గోపాల్, అనంత స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు సామాన్యుడి వజ్రాయుధం

**-తహశీల్దార్ శేఖర్**

**సూర్య వెల్గటూర్**



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు సామాన్యుడి అత్యంత శక్తివంతమైన వజ్రాయుధమని తహశీల్దార్ ఆర్ శేఖర్ అన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తహశీల్దార్ ఆర్ శేఖర్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన యువత, ప్రజాప్రతినిధులు, పలు పార్టీలకు చెందిన నాయకులతో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగ కుండా ఓటు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బండమీది కవిత-గోపి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తటిపర్తి శైలందర్ రెడ్డి, మెరుగు మురళీ గౌడ్,గంగ్ర ప్రతాప్ రావు,శ్రీకాంత్ రావు,సందీప్ రెడ్డి,బందెల ఉదయ్,మెరుగు నరేష్, అనుమల మంజుల, బండమీది ముత్తయ్య,గుంత సంతోష్,బండరీ గంగాధర్, నూనె శ్రీనివాస్, సుద్దాల సురేష్, రేగుంట నర్సయ్య, అయిత తిరుపతి, కారుకూరి చంద్ర శేఖర్, బిళ్లకూరి తిరుపతి, దొరిశెట్టి మల్లేశం,కండ్లే శేఖర్, మన్నే జితేందర్, బోరాకుంట రాజయ్య, చెన్న కుమారస్వామి, వేముల ప్రవీణ్, పంజల తిరుపతి, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## వన్యప్రాణుల గణన సర్వే విజయవంతంలి

**సూర్య కొడిమ్యాల**




జగిత్యాల జిల్లా కొడిమ్యాల అటవీ రేంజ్ పరిధిలో ఏఐటిఈ-2026 వన్యప్రాణుల గణన సర్వే కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.కొండగట్టు-కొడిమ్యాల రేంజ్ పరిధిలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మొయినోద్దీన్ పర్యవేక్షణలో ఈ సర్వే నిర్వహించబడిందని తెలిపారు.ట్రాన్సెక్ట్ లైన్ 2 కి.మీ,ట్రెయిల్ లైన్ 5 కి.మీ సర్వేల ద్వారా జంతువుల పాదముద్రలు,మలవిసర్జనలు ఆధారంగా శాకాహార,మాంసాహార జంతువుల గణన చేపట్టారని,ఈ సమాచారం వన్యప్రాణుల సంరక్షణ,అటవీ నిర్వహణకు ఉపయోగపడుతుందని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మౌనిక తెలిపారు.ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్,బేస్ క్యాంప్ వాచర్ మహేందర్ సహకారంతో సర్వే విజయవంతంగా పూర్తయిందని తెలిపారు.

## నాగులమ్మ దేవాలయ అధ్యక్షుడుగా నాగరాజు

**సూర్య కోరుట్ల, రూరల్,**



మండలం లోని నాగులపేట గ్రామంలోని అతి పురాతన స్వయంభూ నాగులమ్మ దేవాలయ అధ్యక్షులు గా ఉప్పరపెల్లి నాగరాజు, కోశాధికారిగా కుంట రామకృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో దేవాలయం అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి గంగజల, మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ జక్కుల మల్లేశం,నర్సారెడ్డి, సాగర్, శేఖర్ రెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన కె ఎల్ గ్రూప్ అధినేత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కె ఎల్ గ్రూప్ చైర్మన్ కొండా లక్ష్మణ్ హైదరాబాదులోని ఎంపీ అరవింద్ నివాసంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి సమక్ష ంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రానున్న రోజుల్లో జగిత్యాల పట్టణంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కొండా లక్ష్మణ్ అన్నారు.

## పోచమ్మ తల్లికి చలి బోనాలు..

**- భక్తితో బోనం సమర్పించిన భక్తులు**

**సూర్య మెట్‌పల్లి**



ప్రతి యేటా మాగమాసంలో అమవాస్య తరువాత మొదటి ఆదివారం భక్తులు పోచమ్మతల్లికి చలి బోనాలు సమర్పించటం ఆనవాయితీ. ఆదివారం తెల్లవారు జామున 5 గంటల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో చలి బోనాలతో పోచమ్మ ఆలయాల వద్దకు కుటుంబ సభ్యులతో తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకొని, పిల్ల పాపలను చల్లంగా చూడు తల్లి అని అమ్మవారిని వేడుకుంటారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి



## మేడారం జాతరకు పెద్దపల్లి నుండి నిరంతర ఆర్టీసీ సర్వీసులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు వెళ్లే భక్తుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదివారం ప్రారంభించారు. పెద్దపల్లి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన బస్సులకు పచ్చజెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మేడారం జాతర




బస్సుల్లోనూ వర్తిస్తుందని తెలిపారు. మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని అమ్మవార్లను దర్శించుకోవాలని కోరారు. సొంత వాహనాలు, ఆటోలు లేదా ట్రాక్టర్లలో ప్రయాణించి ప్రమాదాలకు గురికావద్దని, సురక్షితమైన ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని ఆయన భక్తులకు సూచించారు. జాతర ముగిసే వరకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరాయంగా ఆర్టీసీ సర్వీసులు నడపనున్నట్లు తెలిపారు. మేడారంలో భక్తులకు వీలుగా గద్దెల సమీపంలోనే ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు డిప్యూటీ ఆర్ ఎం భూపతి రెడ్డి, డి ఎం కల్పన, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

**- పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించుకొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య అన్నారు.ఆదివారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటూ నిజాయితీగా నాయకులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మన దేశంలో పారద




ర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని , ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని, ఎవరు భయపడకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. 2026వ సంవత్సరం నా భారత దేశం - నా ఓటు అనే థీమ్ తో ఓటరు దినోత్సవం జరుగుతుందని, మనమంతా ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని, మన సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు.మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు.భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని ఆర్డిఓ పిలుపునిచ్చా రు.అనంతరం పెద్దపల్లి ఆర్డిఓ జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ను ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు. సీనియర్ ఓటర్లను ఆర్డిఓ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3, ఏ.పి.ఏ ఏరియాల ఉత్తమ ఉద్యోగులు వీరే

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగిందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రామగుండం-3 ఏరియా నుంచి ఉత్తమ అధికారిగా ఓ.సి-1 లో ప్రాజెక్ట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న ఏం.ఉదయ భాస్కర్(డిజిఎం, ఇడఎం), ఉత్తమ సింగరేణియన్ గా ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో హెడ్ ఓవర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న యం.సాంబయ్య, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుంచి ఉత్తమ అధికారిగా డిప్యూటీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న పెండ్యాల వేణు, ఉత్తమ సింగరేణియన్ గా ఎస్.డి.ఎల్. ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న బి.ఓదెలు ఎంపికయ్యారని తెలిపారు. వీరిని కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో జరిగే ప్రధాన వేడుకల్లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతుల మీదుగా సన్మానిస్తారని తెలిపారు.అదే విధంగా రామగుండం -3 ఏరియా నుంచి ఉత్తమ ఉద్యోగులుగా ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో హెడ్ ఓవర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న మామిడి సాంబయ్య, ఇ.పి.హెల్పర్ / గ్రీజర్ గా విధులు నిర్వహిస్తున్న నాయిని రవి, సి.హెచ్.పి.లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బి.రామచంద్రం, ఓసీపీ-2 లో ఇ.పి.ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ పాషా, ఫోర్ మెన్ (మెకానికల్) గా విధులు నిర్వహిస్తున్న బొల్లం శ్రీనివాస్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న డి.రామమూర్తి, సీనియర్ మైనింగ్ సర్దార్ గా విధులు నిర్వహిస్తున్న యం.వెంకట సాయి ఎంపికయ్యారని వీరిని సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న ఏరియా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని తెలిపారు.

## కాషాయ కండువా కప్పుకున్న బిఆర్ఎస్ నేతలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండటంతో భారతీయ జనతా పార్టీలో వివిధ పార్టీలకు చెందిన నాయకుల వలసలు కొనసాగుతున్నాయి. బిజెపి నాయకులు బెజ్జంకి దిలీప్ కుమార్, అడిచెర్ల స్వతంత్ర కుమార్ ఆధ్వర్యంలో 9వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకులు బొల్లం అనిల్, బోల్లం భూమేందర్ వారి అనుచరులు బీజేపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి,జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా గుజ్జుల రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలన, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదం అందిస్తున్న ఫలాల కారణంగాదేశంలోని అన్ని వర్గాల ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారని, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని తెలియచేశారు. పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని ఉద్ఘటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఠాకూర్ రాంసింగ్, పల్లె



సదానందం, పర్శ సమ్మయ్య, జంగా చక్రధర్ రెడ్డి, శివంగారి సతీష్, మోలుగురి రాజవీరు, మోర మనోహర్, కాసనగొట్టు విజయ్, కోదాడి భాస్కర్, పిట్ట వినయ్, కుక్క వంశీ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్లకు ఘన సన్మానం

**సూర్య - సుల్తానాబాద్**




25వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండలం లోని ఐతరాజ్ పల్లి గ్రామంలో సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ దాసరి నారాయణ రెడ్డి, దాసరి బక్కారెడ్డి, ఎర్రం రాంరెడ్డి, కల్వల భీమయ్య లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూమేష్ కుమార్ మాట్లాడుతూ ఓటర్ల భాగస్వామ్యం, ఓటు హక్కు ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోనీ ప్రతి పౌరుడికి గల అమూల్యమైన హక్కు ఓటు హక్కు అని, మీ ఓటు మీ భద్రత- మీ బాధ్యత అని, మీ వాక్కు- మీ ఓటు అవినీతిపై వేటు - అభివృద్ధికి చోటు - మీ ఓటు చూపుడు వేలితో తలరాతను అనంతరం ఓటర్లు తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, జీపీఓ సృజన, వార్డ్ మెంబర్ న్యాతరి అరవింద్, బియల్ వో శ్రీలత, మాధవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నెల్సన్ మండేలా సేవా రత్న అవార్డు అందుకున్న జూపల్లి తిరుమల రావు

**సూర్య - సుల్తానాబాద్**




మండలంలోని నర్సయ్య పల్లి వాసి సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సౌత్ ఇండియా చైర్మన్, నర్సయ్యపల్లి సర్పంచ్ డా. జూపల్లి తిరుమల రావుకు ఆదివారం పాండిచ్చేరిలో జరిగిన కార్యక్రమంలో ఆసియాన్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ తరపున నెల్సన్ మండేలా సేవా రత్న, హ్యూమానిటీరియన్ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జూపల్లి తిరుమల రావు మాట్లాడుతూ రాజకీయ, సామాజిక సేవా కార్యక్రమాల్లో, వ్యాపార రంగాల్లో చేసిన సేవలను, మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయం అందేలా పని చేసినందుకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ గుర్తించి నెల్సన్ మండేలా సేవా రత్న అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అవార్డు అందించిన యూనివర్సిటీ బాధ్యులకు, యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కమాన్ పూర్ లైన్స్ క్లబ్ కు అవార్డుల పంట

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్ పూర్ లైన్స్ క్లబ్ కు అవార్డుల పంట పండింది. ఆదివారం గౌతమి నగర్ లోని ఆర్ఆర్ గార్డెన్ లో లైన్స్ రీజనల్ మీట్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గవర్నర్ కోదండరాం, మల్టిపుల్ చైర్మన్ రాజిరెడ్డి, జెడ్ సి సునీత హాజరై మాట్లాడారు. కమాన్ పూర్ లయన్స్ క్లబ్ కు వివిధ శాఖల్లో అవార్డులు వచ్చాయి. నేత్ర సేకరణలో, అవయవ దానాల దేహ దాన సేకరణలో ముందుంది. దీంతో కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ను ఉత్తమ క్లబ్ గా ఎంపిక చేశారు. రీజియన్ మీట్ లో మొత్తం 11 అవార్డులు గెలుచుకొని ప్రథమ స్థానంలో నిలిచింది. ఆర్ సి రాజేందర్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి, నల్లవెల్లి శంకర్, సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి, కమాన్ పూర్ క్లబ్ మీడియా కోఆర్డినేటర్ జబ్బర్ ఖాన్, చొప్పరి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### డిప్యూటీ తాసిల్దార్ నుంచి ఐఏఎస్ వరకు...

## కరీంనగర్ గర్వంగా భావించే గాజుల శ్యాం ప్రసాద్ లాల్ ఐఏఎస్‌కు ఘన సన్మానం

**సూర్య కరీంనగర్**



డిప్యూటీ తాసిల్దార్?గా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, అంచలంచెలుగా ఎదిగి, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) స్థాయి దాటి ప్రతిష్టాత్మక ఐఏఎస్ హోదా సాధించిన కరీంనగర్ జిల్లాకు గర్వకారణమైన అధికారి గాజుల శ్యాం ప్రసాద్ లాల్ ఐఏఎస్ కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా, టీఎన్జీవో--టీజీవో ఆధ్వర్యంలో స్థానిక ఫిలిం భవన్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను గజమాలలు, శాలువాలతో సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఉద్యోగ సంఘాల నాయకులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గాజుల శ్యాం ప్రసాద్ లాల్ డిప్యూటీ తాసిల్దార్ నుంచి అంచలంచెలుగా ఎదిగి ఐఏఎస్ హోదా సాధించడం కరీంనగర్ జిల్లాకే గర్వకారణమని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఆపద్బాంధవుడిగా, శ్రేయోభిలాషిగా సేవలందించిన ఆయన, ఉద్యోగులందరికీ ఒక ఐకాన్, లెజెండరీ నాయకుడుగా మారారని కొనియాడారు. ఎంత పెద్ద స్థాయికి చేరినా తన మూలాలను, తన జిల్లాను, కరీంనగర్ ఉద్యోగులను మరవకుండా "అందరివాడిలా" ఉంటూ అందరి మనసులు గెలుచుకున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో దారం శ్రీనివాస్ రెడ్డి సంఘం లక్ష్మణరావు, మడిపల్లి కాళీ చరణ్, ముప్పిడి కిరణ్ కుమార్, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, గంగారపు రమేష్, ఒంటెల రవీందర్ రెడ్డి, సందీప్ రావు, నాగుల అనిల్, పూర్ణచందర్ రెడ్డి, సత్యం, కొండల్ రెడ్డి, రామ్మోహన్, సత్యం శీను మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసన్న, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు వెంకట్రెడ్డి, విజయ్ పాటు పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు..

### - బీఆర్ఎస్ ను వీడిన మాజీ కార్పొరేటర్ చల్లా రవీందర్ తో సహా పలువురు నేతలు

### - కాంగ్రెస్ కండువాలు కప్పిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ పురపాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ (అల్గునూర్)లో బీఆర్ఎస్ పార్టీ కోలుకోలేని దక్కా తగిలింది. ఆ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ చల్లా రవీందర్ , నీటి సంఘం మాజీ అధ్యక్షుడు, టెంపుల్ చైర్మన్ కంది అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిందం కిష్టయ్యతోపాటు అనేక మంది గులాబీ నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం అల్గునూర్ చౌరస్తాలో 6వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అల్గునూర్ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెగించి కొట్లాడగలిగే సత్తాగల కాంగ్రెస్ పార్టీ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గెలుపు కోసం బేషరతుగా మద్దతించేందుకే బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు ఈ సందర్భంగా వారు నిర్ద్వంద్వంగా ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలప్పుడు తనను గుండెల్లో పెట్టుకొని గెలిపించిన అల్గునూర్ ప్రజలు గోపు మల్లారెడ్డిని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. తన మాదిరిగానే రాజకీయాల్లో వెన్నంటి ఉంటున్న గోపు మల్లారెడ్డిని కూడా గెలిపించి కాంగ్రెస్ పార్టీని గౌరవించాలన్నారు. అల్గునూరు గ్రామంపైన, ప్రజలపైన తనకు ఎనలేని ప్రేమ ఉందని, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, పార్టీ నాయకులు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించే విషయంలో ఏ లోటు రానివ్వకుండా చూసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడు తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి కార్పొరేషన్ ఎన్నికల్లో గోపు మల్లారెడ్డిని గెలిపించి ఆదరించాలని ఆయన కోరారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే నిరంతరం ఆరాటపడే గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలపైనే ఉందన్నారు. గోపు మల్లారెడ్డితో చాలా ఏళ్లుగా అనుబంధం ఉందని, ఎప్పుడూ తన కోసం కాకుండా ప్రజల కోసం గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతుంటాడని పేర్కొన్నారు. ఇప్పటికే 50 లక్షలకు పైగా సుడా నుంచి నిధులు మంజూరు చేసినట్టు చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి చెప్పారు. ప్రజల ఆప్యాయత, కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకుల అభిప్రాయాల మేరకు గోపు మల్లారెడ్డి గెలుపు ఖాయమైందని ఆయన పేర్కొన్నారు. 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి మాట్లాడుతూ అల్గునూరు ను మరింత అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే కార్పొరేషన్ ఎన్నికల్లో బరిలో దిగుతున్నట్టు చెప్పారు. తాను ఎప్పుడూ సొంత పనుల కోసం పాకులాడలేదని, గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూనే ఉన్నానన్నారు. కార్పొరేటర్ గా గెలిపిస్తే మరింత అభివృద్ధిని చేసి చూపిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ నాయకులు, ఆ పార్టీకి చెందిన కుల సంఘాల నాయకులు జాప రాఘవరెడ్డి, రవీందర్ రెడ్డి, పడాల రమేశ్ గౌడ్, చిందం మల్లేశం,ప్రశాంత్ గౌడ్, జాప లక్ష్మారెడ్డి, జాప వెంకట మల్లారెడ్డి, గోపు అనిల్ రెడ్డి, ఎండీ నిరాజ్, చిల్ల రాములు, తమ్మనవేణి ఓదెలు, వేల్పుల సంతోష్, ఎం.రవి, సంకరి కనకయ్య తదితరులు ఉన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంది లక్ష్మీనారాయణ రెడ్డి, పార్టీ నాయకులు సుదగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, శ్రీగిరి రంగారావు, గువ్వ రాజేందర్ రెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి,గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, అట్ల అనిల్, తొర్తి అరవింద్, ముంజ స్వాతి, కొమ్మ శ్రీనివాస్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, నందగిరి రవీంద్రచారి, ముస్కు ఉపేందర్ రెడ్డి, బైర సంతోష్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క - సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లిలో ప్రతి రెండేళ్లకోసారి జరిగే సమ్మక్క – సారలమ్మ జాతర మినీ మేడారాన్ని తలపిస్తుంది. ఈ జాతరను పరిపాటి వంశీయుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఇప్పటి వరకు 48 సంవత్సరాలు పూర్తి చేసుకుని 49 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సమ్మక్క – సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని కమిటీ సభ్యులు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పరిపాటి లక్ష్మారెడ్డి, సర్పంచ్ గజ్జల మొగులయ్య మాట్లాడుతూ ఇతర గ్రామాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ వచ్చే భక్తుల కోసం రవాణా సౌకర్యంతో పాటు వైద్య సదుపాయం, నీటి సదుపాయం, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం, అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. పోతిరెడ్డిపల్లి మినీ మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర 48 వ సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా



ఈనెల 28 నుంచి ప్రారంభమవుతున్న ఆధ్యాత్మిక వేడుకకు పాల్గొనాల్సిందిగా ఆహ్వాన పత్రికను రాజకీయ ప్రముఖులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాలకవర్గం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క జాతర ఏర్పాట్లు పరిశీలన

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో జరిగే సమ్మక్క – సారలమ్మ జాతర పనులను శనివారం జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీ నారాయణ పరిశీలించి తగిన సూచనలను అధికారులకు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆవుల తిరుపతి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కుమారస్వామి

**సూర్య, హుజురాబాద్.**



హుజురాబాద్ పట్టణానికి చెందిన కరుణశ్రీ ఆసుపత్రి అధినేత దాసి కుమారస్వామి ఆదివారం రాత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో 22వ వార్డు నుండి కుమారస్వామి పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, నాయకులు వర్ధినేని రవీందర్ రావు, పోరెడ్డి శంతన్ రెడ్డి, గందె శ్రీనివాస్, ముక్క రమేష్, పాల కిషన్ ఉన్నారు



## బీఆర్ఎస్‌లోకి బారీగా చేరికలు

**సూర్య తిమ్మాపూర్**

అల్గునూర్ లోని వివిధ కులసంఘాల నాయకులు, యూత్ నాయకులు దాదాపు 250 మంది తరలివచ్చి తిమ్మాపూర్ మండల బీఆర్ఎస్ కార్యాలయంలో రసమయన్న ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీ ద్వారా పదవులు అనుభవించి. స్వార్థంకోసం పార్టీకి ద్రోహం చేసిన వారికి గుణపాఠం చెప్తాం అంటూ ప్రజలు నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా పార్టీలో చేరి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ అభ్యర్థి కాల్వ మల్లేష్ ని పార్టీ ఆదేశాల మేరకు గెలిపిస్తామని నినాదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్గునూర్ ఇంచార్జ్ కేతిరెడ్డి దేవేందర్రెడ్డి, పార్టీ మండల్ అధ్యక్షులు రావుల రమేష్, పీఏసీఎస్ ఎక్స్ చైర్మన్ స్వామి రెడ్డి, 8వడివిజన్ అభ్యర్థి కాల్వ మల్లేష్, ఆత్మ మాజీ చైర్మన్ పాశం అశోకరెడ్డి, సిరిసిల్ల అంజయ్య, సిల్ల పార్శ రామ్,గన్నేరువరం మండల్ అధ్యక్షులు గంప వెంకన్న, సల్ల మహేందర్,పొన్నం అనిల్,ఎర్రం అనంతరెడ్డి,యూత్ నాయకులు గట్టెపల్లి దీపక్ , దాసం కమలాకర్ , ముంజ సంపత్ ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయం...

### - ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టించడమే తన లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గారు అన్నారు. ఆదివారం పెద్దపెల్లి పట్టణంలోని పలు వార్డులలో 16.80 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్, సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పలు వార్డుల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'వార్షిక డీ-మొబిలైజేషన్ పరేడ్'

**- ముఖ్య అతిథిగా హాజరైన సిపి గౌష్ ఆలం, ఐపిఎస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన వార్షిక డీ-మొబిలైజేషన్ (Annual De-mobilization) పరేడ్ కార్యక్రమం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరై, సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించి పరేడ్‌ను పర్యవేక్షించారు. అనంతరం పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి సిపి ప్రసంగిస్తూ.. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ అన్యువల్ మొబిలైజేషన్







కార్యక్రమం ద్వారా సిబ్బందికి వృత్తిపరమైన శిక్షణను పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు. బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ పూర్తయిన తర్వాత, ఇలాంటి వార్షిక శిక్షణా తరగతులు పోలీసుల్లో మరింత నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని, దీనివల్ల ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. గత నాలుగు వారాలుగా జరిగిన ఈ శిక్షణా కాలంలో సిబ్బందికి క్షేత్రస్థాయి విధులకు సంబంధించిన పలు కీలక అంశాలపై తర్ఫీదు ఇచ్చారన్నారు. వివిధ రకాల తుపాకుల వినియోగం, మెయింటెనెన్స్‌పై ప్రత్యేక శిక్షణ, ఖైదీలను కోర్టులకు లేదా ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లే సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు, భద్రతా గార్డుగా, పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ (PSO)గా నిర్వహించాల్సిన బాధ్యతలు, అత్యవసర సమయాల్లో గురి తప్పకుండా ఫైరింగ్ చేసే విధానంపై ప్రాక్టికల్ శిక్షణ అందించమన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అధికారులు, సిబ్బందిని సిపి ప్రత్యేకంగా అభినందించారు. క్రమశిక్షణతో కూడిన ఇటువంటి శిక్షణలు పోలీసు వ్యవస్థ పటిష్టతకు దోహదపడతాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఆర్.ఐ. పరిపాలన రజినీకాంత్ కమిషనరేట్ పరిధిలోని పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీణవంకలో 'మినీ మేడారం' జాతర

**- 50 ఏళ్ల వేడుకకు సర్వం సిద్ధం...!**

**సూర్య, వీణవంక**

తెలంగాణలో మేడారం జాతర ఎంత ప్రసిద్ధమో, కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో జరిగే 'మినీ మేడారం' జాతర కూడా అంతే విశిష్టమైనది. ఈ ఏడాది ఈ జాతర 50వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పాడి రామకృష్ణా రెడ్డి, యుప్ టివి ఫౌండర్, సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 28వ తేదీ నుండి ఆధ్యాత్మిక వేడుకలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘఢ్, మహారాష్ట్రల నుండి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే



అవకాశం ఉంది. భక్తులు తమ మొక్కులు తీర్చుకుంటూ అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని (బెల్లం) సమర్పించుకోనున్నారు. ఈ సందర్భంగా పాడి ఉదయ్ నందన్ రెడ్డి మాట్లాడుతూ 50 ఏళ్ల మైలురాయిని పురస్కరించుకుని జాతరను మును పెన్నడూ లేని రీతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అత్యవసర చికిత్స కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు, వేసవి దృష్ట్యా నిరంతర మంచినీటి సరఫరా, భక్తుల సౌకర్యార్థం తగినన్ని మరుగుదొడ్ల ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈ వేడుకకు పలువురు రాజకీయ ప్రముఖులను కూడా ఆహ్వానించినట్లు ఆయన వెల్లడించారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని సమ్మక్క - సారలమ్మల ఆశీస్సులు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

# ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజాస్వామ్య దేశంలో సామాన్య పౌరుడి ఆయుధం ఓటుహక్కు అని.. ఎన్నికల వేళ ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటు ఎంతో కీలకమైందని అన్నారు. ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని, అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగా పరిడవిల్లుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఉత్తమ సేవలు అందించిన ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు, టెక్నికల్ మేనేజర్లు, బీఎల్వోలకు



జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు అందించారు. పలువురు సీనియర్ సిటిజన్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారు.

**ర్యాలీని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్**

జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి భగత్ సింగ్ చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఈ ర్యాలీని ప్రారంభించారు. ఓటును మించి ఏది లేదు- నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ర్యాలీ తీశారు. కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు, స్కౌట్, గైడ్స్ విద్యార్థులు, కలెక్టరేట్, రెవెన్యూ సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, డీవైఎస్ఓ శ్రీనివాస్, జిల్లా యువజన అధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు వేయడం వృథా

**- అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్**

కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు వేయడం వృథా అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆదివారం 64వ డివిజన్?లో గందె కల్పన ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరై



డివిజన్ కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గల్లీగల్లీ సమస్యల పరిష్కారం, రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి అభివృద్ధి పనులు కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు గందె కల్పన, విశ్వేశ్వరరావు, చక్రధర్ రావు, డివిజన్ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్నా పూర్వ విద్యార్థులు

**సూర్య తిమ్మాపూర్**



స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లోనూ తోడుంటామని నిరూపించారు. మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామనికి చెందిన కేతిరెడ్డి అమరవర్ధన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, 1997-98 బ్యాచ్ కి చెందిన 10 వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం మిత్రుని కుటుంబనికిరూ.35,200 ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి చేయూతనందించారు. అమరవర్ధన్ రెడ్డి స్నేహితులను గొల్లపల్లి గ్రామస్తులు అభినందించారు. సహాయం అందజేసిన వారిలో శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, రాజి రెడ్డి, జీవన రెడ్డి, వెంకటేశం, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పేరు మార్చడం అన్యాయం

**- ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితమే గణతంత్ర దినోత్సవం**

**సూర్య కొత్తపల్లి**



ఎంతోమంది మహనీయులు భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి దేశ పౌరులకు గొప్ప గణతంత్ర రాజ్యాన్ని రాజ్యాంగాన్ని ఇచ్చారని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, ప్రముఖ సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత నాయకుడు రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్క పౌరునికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సూర్య దినపత్రిక

**- మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి**

**- చొప్పదండి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్**

**సూర్య చొప్పదండి**




ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సూర్య దినపత్రిక పనిచేస్తుందని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి,, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ అన్నారు.. ఈ సందర్భంగా ఆదివారం సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రస్తుతం నేటి సమాజంలో సూర్య దినపత్రిక ప్రజలకు ఉపయోగపడే విషయాలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేయడంలో ముందంజలో ఉంది అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సూర్య దినపత్రిక రిపోర్టర్ కందుల స్సైలా గౌడ్,, బి ఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు రామకృష్ణ,, కొత్తూరు మహేష్,, మాజీ కో ఆప్షన్ మెంబర్అజ్జు,, బి ఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు గాండ్ల లక్ష్మణ్,, శ్రీనివాస్ గౌడ్,, తేజ, గోదావరిఖని రవి,, కుమారస్వామి పాల్గొన్నారు..

## మున్సిపల్ ఎన్నికలకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలి

**- చాడ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్**




రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్‌లో సిపిఐ కార్పొరేటర్లుగా అడుగు పెట్టాలని సిపిఐ శ్రేణులకు సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్?లో నగర సిపిఐ నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఐ అని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, స్మార్ట్ సిటీ పనులు, తీగల వంతెన, మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణాల్లో జరిగిన అక్రమాలపై పోరాటాలు చేసి విజిలెన్స్ విచారణ కోరిన పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి న్యాలపట్ల రాజు, నగర నాయకులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, గామినేని సత్యం, మాడిశెట్టి అరవింద్, బాకం ఆంజనేయులు, కూన రవి, నేదునూరి లక్ష్మణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దంఖా

## - మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**సూర్య, కోరుట్ల**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దంఖా మోగించి అన్ని మున్సిపాలిటీల్లో అత్యధిక సీట్లు సాధిస్తుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గడిచిన రెండున్నర సంవత్సరాల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వల్ల పట్టణాలు, పల్లెలు అన్ని విధాలుగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం కాంగ్రెస్




హయాంలో మహిళలు, వృద్ధులు సహా అన్ని సామాజిక వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి చోట కాంగ్రెస్ పార్టీ అత్యధిక చైర్మన్ పదవులను కైవసం చేసుకోవాలని ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రతి ఎన్నికలో అందరికీ సీట్లు రావడం సాధ్యం కాదని, సీట్లు రాని వారికి రానున్న రోజుల్లో నామినేటెడ్ పోస్టులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందరూ సమన్వయంతో పని చేసి ప్రతి వార్డులో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ--ఎస్టీ--మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తాం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని పలు సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం మంజూరు పత్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి అందజేశారు. అనంతరం 10 లక్షలతో భగవంతరావు నగర్ రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ ములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని,పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, ఇది గత 50 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. మురుగు నీరు గుడి చెరువులో,మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయన్నారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.



# ప్రధాన రహదారిపై మీటింగ్‌లా...!

## - అనుమతులేలా ఇస్తారు..?

**సూర్య, తిమ్మాపూర్**

అల్గునూర్ రాజీవ్ రహదారి పై ఆదివారం కాంగ్రెస్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేయడం పై తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అభ్యంతరం వ్యక్తం చేసారు. అల్గునూర్ చౌరస్తా లో ప్రజలకు సంక్షేమ కోసం గానీ,రాజకీయ పార్టీ ల అవసరాలకోసం గానీ రాస్తా రోఖో లేదా ధర్నా చేసినట్లయితే సుమారు కిలో మీటర్ వరకు ట్రాఫిక్ జాం జరుగుతుంది.ఈ ట్రాఫిక్ ను సరి చేయడానికి అరకొరగా ఉన్న పోలీసులకు చాలా ఇబ్బంది జరుగుతుంది.అందుకే పోలీసులు ఇటువంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకుండా ఇబ్బందులు చేస్తారు.ఒకవేళ అనుమతి లేకుండా కార్యక్రమాలు చేస్తే కేసులు భాద్యులపై నమోదు చేయడం జరుగుతుంది.ఇదే నిబంధన కాంగ్రెస్ పార్టీ నాయకులకు వర్తించదా..? ఈనాటి సమావేశం నిర్వహించిన భాద్యులపై కేసులు నమోదు చేస్తారా అని



ప్రశ్నించారు.కాంగ్రెస్ సమావేశానికి ఏమైనా అనుమతులున్నాయా అని పోలీస్ వారిని అడిగితే తెలియదని సమాధానం చెప్పినట్లు బీజేపీ అధ్యక్షులు తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల కోసం ట్రాఫిక్ జాం వల్ల ప్రజలకు ఇబ్బంది జరిగే ప్రాంతాలలో ఎటువంటి సభలకు, సమావేశాలకు అనుమతులు ఇవ్వరాదని మీడియా ద్వారా అధికార యంత్రాంగాన్ని కోరినట్లు తెలిపారు.ప్రజలకు ఇబ్బంది జరిగేలా నడిరోడ్డుపై సభలుఏర్పాటు చేసే కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలిని ఖండిస్తున్నట్లు ప్రకటన లో పేర్కొన్నారు.

# యదేచ్ఛగా నర్సింగపూర్ గుట్టల దోపిడి

## - స్థానిక అవసరాలకు వరద కాలువ మట్టి - పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## - ప్రజా ఆస్తుల రక్షణకు కాపలా ఉంటా- మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగపూర్ గుట్టల దోపిడి యదేచ్ఛగా కొనసాగుతోందని, ప్రభుత్వం మారినా గత ప్రభుత్వ హయాంలో జరిగిట్లే దోపిడి ఇంకా కొనసాగుతుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత అని ఆయన అన్నారు. గుట్టలు ప్రకృతి ప్రసాదించిన వనరులని, నర్సింగపూర్ గ్రామం గుట్టలు జగిత్యాలకు వరం లాంటివని తెలిపారు.దశాబ్ద కాలంలో గుట్టలు కరిగిపోయాయని, ఇల్లు లేనీ నిరుపేదలకు ఇళ్ళు మంజూరు చేయించడం కమ్యూనిస్టుల నినాదం అని, అక్రమ మట్టి తవ్వకాలతో గుట్టలు చదును చేసినట్లుగా మట్టిని తరలించడంతో ఇళ్ల స్థలాల కోసం కమ్యూనిస్టుల పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి, గుడిసెలు వేసుకొన్నారని తెలిపారు. ప్రజలు మార్పు కోరడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ప్రకృతి కాపాడుతారని అందరూ ఆశించినా అక్రమ తవ్వకాలు ఆగడం లేదని అన్నారు.గుట్టలు కాపాడాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన కానరావడం లేదన్నారు. గూగుల్ మ్యాప్ ద్వారా 2014 లో 437 సర్వే నంబర్ లో గుట్టలను నేడు గుట్టల పరిస్థితి పరిశీలించాలన్నారు. గుట్టలు కరిగిపోవడానికి బాధ్యులు ఎవరని, ప్రభుత్వ స్థలాలు, గుట్టలు కాపాడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై లేదా అని మాజీ మంత్రి



జీవన్ రెడ్డి ప్రశ్నించారు. గుట్టలను కాపాడితే గ్రీన్ జోన్ అవుతుందని, నర్సింగపూర్ గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన వంశీ, పాలక మండలి గుట్టలు కాపాడాలని తీర్మానం చేసి, కలెక్టర్ల కు వినతి పత్రం అందజేశారన్నారు. అధికారులు చర్యలు తీసుకుంటామని చెప్పి 20 రోజులు అవుతున్నా -

**- గుట్టల తవ్వకం..దోపిడి ఇంకా**

ఇసుక ధర తగ్గించాలని, అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని విజ్ఞప్తి చేసిన, అక్రమ మట్టి తవ్వకాలకు మైనింగ్ తో పాటు రెవెన్యూ అధికారుల బాధ్యత వహించాలన్నారు. ప్రజా ఆస్తులకు కాపలా గా ఉంటానని, ప్రకృతిని కాపాడేందుకు నా వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నర్సింగపూర్ గుట్టలు కాపాడుకోవాలి. పర్యావరణాన్ని కాపాడడం అందరి బాధ్యత అని ఆయన అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ జున్ను రాజేందర్, శీలం సురేందర్, వంశీ, రాధాకిషన్, పుప్పాల అశోక్, కమటాల శ్రీనివాస్, రఘువీర్ గౌడ్, దూలూరి సాయి, జెల్ల రవీందర్, రవి, అరె రంజిత్, రాగుల ప్రదీప్, మల్లేష్ , మల్లారెడ్డి పాల్గొన్నారు.

### అన్నగా ఆశీర్వదించారు..

# అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా..

## - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## - ధర్మపురి మున్సిపల్ పరిధిలో రూ. 2 కోట్ల 54 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**సూర్య, ధర్మపురి:**

నియోజకవర్గ ప్రజలు తనను ఒక అన్నగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించారని నియోజకవర్గంలోని ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోనీ పలు వార్డుల్లో రూ. 2 కోట్ల 54 లక్షల తో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పనులకు శంకుస్థాపనలు చేశారు . ఇందులో సీఎస్ఆర్ నిధులు రూ. 50 లక్షలు కాగా రూ. 2 కోట్ల 4 లక్షల స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ (ఎస్డీఎఫ్) నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గెలిచినా ఓడినా ధర్మపురి ప్రజల మధ్యనే ఉన్నానని, తాను ధర్మపురి పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే కుల సంఘాల భవనాలకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ధార్మిక క్షేత్రమైన ధర్మపురిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి స్థానికుల సలహాలు సూచనలు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు.

గత ప్రభుత్వ కాలంలో మూతపడిన నైట్ కళాశాలను తెరిపించడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. ధర్మపురికి రెవిన్యూ డివిజన్ తీసుకురావడమే కాకుండా బస్సు డిపో ఏర్పాటుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. 2027 నిర్వహించే గోదావరి పుష్కరాలకు ఆరు నెలల ముందుగానే పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేద్దాం అని అన్నారు. ధర్మపురి పట్టణాన్ని ఒక అందమైన ఆధ్యాత్మిక పట్టణంగా తీర్చిదిద్దుతానాన్ని మంత్రి తెలిపారు. అందుకు ప్రజలు సహకరించాలని మంత్రి కోరారు. మంత్రి పర్యటన సందర్భంగా ధర్మపురిలో రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం కోసం పెన్షన్ భవనం నిర్మాణం చేసుకుంటామని కోరగా రూపాయలు ఐదు లక్షలు నిధులు వెచ్చించడానికి మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు సీపతి సత్యనారాయణ, సుముక్, సింహరాజు ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి

## - కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

**సూర్య మెట్‌పల్లి:-**

ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రాబోతుందని. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మరచి పోలేదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 12వ వార్డు కు చెందిన సుద్దాల హారిక రాజేశ్వర్ గౌడ్ తన అనుచరులతో బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ హయాంలో ఆయన రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టారని. పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, బీడీ కార్మికుల కు, వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఫెన్షన్ లు అందజేశాడని. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నీటిని అందించాడని ఆయన చేసిన అభివృద్ధి నేటికి కంటి ముందు కనబడుతుందని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ మాటల పార్టీ కాదని చేతల పార్టీ అని ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేర్చే పార్టీ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# యోగాతో ఆరోగ్య భాగ్యం....ఆనంద యోగం

## - సక్రమ జీవన విధానానికి 'అష్టాంగ యోగ' - శ్రీ కోటీ కలింగరాజు శ్రీకృష్ణ అష్టంగ యోగ గురువు.

**సూర్య జూలపల్లి**

యోగ సాధనతో ఆరోగ్య భాగ్యం లభించడమే కాకుండా ఆనంద యోగం కలుగుతుందని మానసిక శుద్ధి,శరీర దారుఢ్యం,రోగనిరోధక శక్తి పెంపొందించి,శరీరాన్ని, మనసుని క్రమశిక్షణలో ఉంచేందుకు,జీవన విధానం సక్రమంగా ఉండడానికి 'అష్టాంగ యోగ'ఎంతో ఉపయోగపడుతుందని యోగ గురువు శ్రీ కోటి కళింగరాజు అన్నారు. మండల కేంద్రంలో గతవారం రోజులుగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ అష్టాంగ యోగ సాధనలో భాగంగా ఆదివారం యోగ అభ్యాసకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అష్టాంగ యోగ సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని యోగ సాధనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. యోగా ద్వారా మానవ జీవితానికి లక్ష్య నిర్దేశం చేయడమే. ఇందుకు యమ, నియమ, ఆసనాలు, ప్రాణాయామం, ప్రత్యాహారం, ధారణ, ధ్యానం, సమాధి అనే అష్ట అంగాలు ఉన్నాయి. మన శరీరాన్ని, మనస్సును నియంత్రించేదే యోగా. శరీరం సమతుల్యంతో ఉండి,శక్తి నిండుగా ప్రవహిస్తున్నట్లయితే ఆరోగ్యంగా ఉన్నట్లే. శారీరక, మానసిక సమస్యలకు పరిష్కార దిశగా యోగాసనాలు మేలు చేస్తాయి. ఇంగ్లీషు మందులు కూడా పనిచేయని పరిస్థితిలో యోగాతో దీర్ఘకాలిక వ్యాధుల్ని దూరం చేసుకోవచ్చని ప్రాచీనమైన మన యోగా ప్రాముఖ్యతను ప్రపంచమంతా గుర్తించిన మనం మాత్రం వెనుకబడిపోతున్నామని ప్రజలందరికీ యోగా సాధన చేరువ చేయాలని వచ్చే ఆదివారం జూలపల్లిలో రెండవ శిక్షణ బ్యాచ్ ప్రారంభమవుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని యోగా గురువు శ్రీ కోటి కలింగరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు తాటిపెల్లి శ్రీనివాస్,అమరగాని మమత-ప్రదీప్ కుమార్,పురుషోత్తం,పాతకుల అనిల్,ఎలిగేటి శ్రీనివాస్,దండె వెంకటేశం,అందె లలిత-శివ ప్రసాద్,కుమారస్వామి,కనపర్తి ధనలక్ష్మి-రాజేందర్,వైద్య మానస-నరేష్,లక్ష్మణ్,వెంగళ స్రవంతి-శ్రీనివాస్,పిట్టల జనార్ధన్,కోడూరి మధు,మిట్టపల్లి భాస్కర్,ఉప్పుల శ్రీకాంత్, అట్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





# జగిత్యాలలో అంబేద్కర్ స్మరణం.

## - ఘనంగా నివాళి అర్పించిన అంబేద్కర్ వాదులు.

**సూర్య జగిత్యాల 02**

జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామ సర్పంచ్ గోకల సుమలతరంజిత్ పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ జరుగు ప్రతి దగ్గర ప్రపంచం మేధావిగా గుర్తింపు పొందిన భారత రత్న అంబేద్కర్ ఫోటో ఉంచి వారికి గౌరవమివ్వాలని కోరారు. అంబేద్కర్ గురించి విస్తృతంగా తెలుసుకొనుటకు స్వచ్ఛందంగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమం అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26 తేదీన దేశంలోని బడుగు బలహీన వర్గాలు ప్రతి ఒక్కరు స్వేచ్ఛ వాయువులు, హక్కులు పొందరంటే అంబేద్కర్ త్యాగం కృషి మేధస్సు ఉందని కొనియాడారు. దేశ ప్రజలందరూ అంబేద్కర్ సేవలను స్మరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య,ఆనంతుల కాంతారావు, కాయితి శ్రీనివాస్,కంటె అంజయ్య ,బొంకంటి రవి, బొల్లం ప్రభాకర్, దాసరి లచ్చయ్య, రుద్ర మనోహర్, సుంకరిపల్లి అశోక్, సంకె మహేష్,నల్ల సురేష్,దార శేఖర్, దార గంగాధర్, దార తిరుపతి, బత్తుల రాజేందర్, మూగల జలందర్,మూగల నిఖిల్, మేదిని రవి, మేదిని శాంతయ్య, మేదిని రాశేఖర్, రొండి రాజేష్, అచ్చ నారాయణ, గోకల సురేష్, గోకల పర్శరాములు, శ్రీపతి దామోదర్, దాసరి ప్రవీణ్,కొల్లూరి సురేందర్, దుమాల గంగాధర్,దళిత సంఘాల సీనియర్ నాయకులు,తదితర అంబేద్కర్ వాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**సూర్య, రాయికల్**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలో గత పది రోజులుగా జరుగుతున్న రాయికల్ లోకల్ టోర్నీ క్రికెట్ సీజన్ 5 ఫైనల్ మ్యాచ్ ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఫైనల్ లో వికె వారియర్స్,హై క్లిక్ జట్లు తలపడగా హోరా హోరిక జరిగిన క్రికెట్ మ్యాచ్ లో విజేతగా వికె వారియర్స్,రన్నర్ గా హై క్లిక్ ట్రోఫీలను కైవసం చేసుకున్నాయి. మొదటి బహుమతి స్పాన్సర్ విశ్వశాంతి హై స్కూల్ మచ్చ గంగాధర్, ద్వితీయ బహుమతి స్పాన్సర్ శ్వేత ట్రేడర్స్ కాటిపల్లి రామిరెడ్డి, జట్ల స్పాన్సర్లు మచ్చ శేఖర్,హరీష్,సుంకె వంశీ, సురేష్,రాబ్బాని, శ్రావణ్, రోహిత్, టోర్నమెంట్ ఆర్గనైజర్లు హరీష్,రాం కీ,కోల నరేష్,ఫైజల్ లు సహకరించారు. గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బత్తిని భూమయ్య, సితార రెస్టారెంట్ రాజేష్, కామెంట్టర్ కిరణ్, ఫసి , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శైలేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు, పిసిసి మెంబర్ తటిపర్తి శైలేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు, అభిమానుల సమక్షంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శైలేందర్ రెడ్డి పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కత్తిరించి,పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. అంతకుముందు శైలేందర్ రెడ్డి పార్టీ శ్రేణులు, అభిమానుల తో కలిసి కోటిలింగాల పార్వతీ కోటేశ్వర స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి,కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పుదారి రమేష్, మెరుగు మురళీ గౌడ్,గుండాటి సందేప్ రెడ్డి,బందెల ఉదయ్ గౌడ్,గంద్ర ప్రతాప్ రావు,శ్రీకాంత్ రావు,అనుమల మంజుల,బోరాకుంట రాజయ్య,దోరిశెట్టి మల్లేశం,కారుకూరి చంద్రశేఖర్,శ్రావణ్ రెడ్డి,బిళ్లకూరి తిరుపతి,అయిత తిరుపతి, కండ్లే శేఖర్, కుశనపల్లి తిరుపతి,మ్యాకాల పోచయ్య,హరీష్. తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ జివి రమణ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ మాజీ కార్పొరేటర్ గొట్టేముక్కుల ఉమారాణి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. డివిజన్లోని యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో ఇట్టి క్రికెట్ పోటీలు నిర్వహించినట్టు ఉమారాణి వెంకటరమణ తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన జట్టులను ప్రోత్సహించడానికి బహుమతులను కూడా అందజేయనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

# యైటింక్లైన్ కాలనీలో అపరిచిత లింకుల కలకలం.

**సూర్య యైటింక్లయిన్ కాలనీ.**



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో, ముఖ్యంగా యైటింక్లైన్ కాలనీ పరిధిలో పలువురి సెల్‌ఫోన్లకు వాట్సాప్ ద్వారా అపరిచిత లింకులు వస్తున్నట్లు సమాచారం. చాలా మంది తెలియక ఆ లింకులను ఓపెన్ చేయడంతో వారి బ్యాంక్ ఖాతాల నుంచి వందలలో, వేలలో, లక్షల రూపాయలు నగదు మాయం అవుతున్నట్లు ఫిర్యాదులు నమోదయ్యాయి. ఈ ఘటనలపై పోలీసులు రంగంలోకి దిగారు. బాధితులు వెంటనే సైబర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. ముఖ్య హెచ్చరిక బ్యాంక్ పేరుతో గానీ,అపరిచిత వ్యక్తుల నుంచి , గ్రూపుల్లో , తెలిసిన వ్యక్తుల నుంచి వచ్చినట్టుగా కనిపించినా వాట్సాప్‌లో వచ్చే ఎలాంటి లింక్ నైనా ఓపెన్ చేయవద్దు. మీరు జాగ్రత్త పడండి ఖని ఏసీపీ యం. రమేష్. తెలిపారు.

# పరీక్షల ఒత్తిడిని కరిగిస్తూ, ఎగ్జామ్ థాన్ రన్‌లో పాల్గొన్న ఐవివై పాఠశాల విద్యార్థులు

## - పరీక్షల ముందు ప్రేరణాత్మక పందెం , ఐ. వి. వై విద్యార్థుల జోష్ .......

**సూర్య కొత్తపల్లి ;**

" స్ట్రెస్ కి బై బై సక్సెస్ కి హాయ్ " మార్కుల కోసం కాదు, కలల కోసం పరిగెత్తు అంటూ పరీక్షల ఒత్తిడిని దూరం చేసుకుని విద్యను ఆనందంగా స్వీకరించాలని ఉద్దేశంతో రన్ ఫర్ డ్రీమ్స్ నాట్ ఫర్ మార్క్స్ అనే నినాదంతో ఎగ్జామ్ థాన్ 2026 ను ఆదివారం ఉదయం S R R కళాశాల ప్రాంగణంలో కావేరి విశ్వవిద్యాలయం నిర్వాహకులు మూడు కేటగిరీలు ప్రవేశపెట్టగా మొత్తం నాలుగు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు .విద్యార్థులు 3 K , 5K, 10K రేసుల్లో ఉత్సాహంగా పరిగెత్తారు . వారిలో చాలామంది తమ కష్టాన్ని ధైర్యాన్ని చూపిస్తూ గమ్యాన్ని చేరుకున్నారు. పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేష్ గారు , మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారితో కలిసి పరుగులో పాల్గొనడంతో ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది .ఈ కార్యక్రమంలో ఐ వి




వై పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేష్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో పోటీతోపాటు స్ఫూర్తిని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని , పరీక్షలు కేవలం మార్కుల కోసమే కాదని వారిలో భయం , ఒత్తిడి తగ్గిస్తుందని , సహకారం క్రీడా స్ఫూర్తి పట్టుదల వంటి విలువలను పెంపొందిస్తుందని , తద్వారా తమ స్వప్నాలను సాధించే ధైర్యాన్ని కలిగిస్తుందని వారు సందేశం ఇచ్చారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి టీ షర్టు , మెడల్స్ , మరియు రిఫ్రెష్మెంట్స్ అందించారు . విద్యార్థులు 3 K , 5K, 10K విభాగాల్లో ఉత్సాహంగా పాల్గొని 18వ స్థానంలో ఐ వి వై పాఠశాల విద్యార్థులు గర్వకారణ విజయాలు సాధించి , 12 మంది విద్యార్థులు మొదటి స్థానంలో అద్భుతంగా రాణించి పాఠశాల కి గౌరవం తీసుకువచ్చారు .ఇందులో భాగంగా 3 K , 13 నుండి 17 వర్గం వారు ఎస్ . భవ్య శ్రీ 10 ,000 నగదు బహుమతి , వి రినీష్ 7,500 , ఎం ఫణిందర్ రెడ్డి 5,000 , ఎస్ . రుత్విక 5 ,000, 8 నుండి 12 వర్గం వారికి బి . కుషాల్ 10 ,000 , వి ఐషాని 7,500 , బి . హృతిక్ 7, 500 , జి . సహర్ష్ రెడ్డి 5 ,000 , తదితరులకు నగదు బహుమతి ఇచ్చి వారిని సత్కరించారు . పాఠశాల వ్యవస్థాపకులు విద్యార్థులను అభినందిస్తూ ఎగ్జామ్ థాన్ వంటి కార్యక్రమాలు విద్యార్థులకు నిర్వహించడం ద్వారా వారిలో అభ్యసనం మెరుగుపడి వారిలో ఒత్తిడిని తగ్గిస్తుంది అని విద్యార్థులను అభినందించారు .

# డిటిఎఫ్. మండల కమిటీ ఎన్నిక

**సూర్య, ఇల్లందకుంట**





ఇల్లందకుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్( డిటిఎఫ్ ) ఇల్లందకుంట మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా ఏబూసి శ్రీనివాస్, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. సదానందం, జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి సమక్షంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎస్. సంపత్, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. వేణు, ఉపాధ్యక్షులుగా జి. ప్రకాష్, టి. సంతోష్, డి. ఉమాదేవి, ఆర్. రాజిరెడ్డి, కార్యదర్శులుగా కె. అనిల్, సిహెచ్. రామకృష్ణ, టి. రమాదేవి, వి. శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్లుగా ఏ. శ్రీనివాస్, ఎం సమ్మిరెడ్డి, టి. శ్రీధర్, వి. శాంతమ్మ, బి. రమాదేవి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా డి. ఆనందం, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎస్. నికిత, ఏ. అపర్ణ లు ఎన్నికయ్యారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్. విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్నటువంటి ఐదు డిఏలు, పిఆర్సి, జిపిఎఫ్ బకాయిలు, పెన్షనర్స్ కి రావలసిన బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ. శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మందారపు సదానందం, డిటిఎఫ్ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండగట్టు అర్చకులపై ఈవో చేసిన వ్యాఖ్యలు సరికావు

**సూర్య కోరుట్ల**



కోరుట్ల ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన కొండగట్టు దేవాలయ అర్చకులను దేవాలయ ఈవో చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని కోరుట్ల మండల దూప దీప నైవేద్య సంఘ అధ్యక్షులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, గౌరవ అధ్యక్షులు సేనాపతి ప్రవీణ్ కుమారాచార్య ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం దైవ ఆరాధలో ఉండే అర్చకులు దేవుని సేవలోనే ఉంటారని వారికి బయట విషయాలపై ఎటువంటి సంబంధం ఉండదని అధికారులు ఆదేశిస్తేనే అర్చకులు పని చేస్తారని అలాంటి అర్చకులను ఆలయ ఈవో శ్రీకాంత్ అధికార బలంతో అనుచిత వ్యాఖ్యలు పద్ధతి కాదని ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని దూప దీప నైవేద్య సంఘం అర్చకులకు సంఘీభావం తెలుపుతుందని ఈవో తో అర్చకులకి క్షమాపణ చెప్పించాలని లేనిచో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు మరిగంటి శ్రీవత్సవ, ముప్పవరం చక్ర పాణి, ఫణింద్ర శర్మ మరియు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుడిని కులం పేరుతో దూషించిన వ్యక్తి పై కేసు నమోదు

**సూర్య, వీణవంక**

గ్రామ వార్డు సభ్యుడిని కులం పేరుతో దూషించి, అందరి ముందు అవమానపరిచిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... దేశాయిపల్లి గ్రామానికి చెందిన కాంపల్లి మల్లయ్య (52, తండ్రి: ఒదేలు) ఒకటో వార్డు మెంబర్?గా కొనసాగుతున్నారు. అదే గ్రామానికి చెందిన కాంతాల రామచంద్రారెడ్డి అనే వ్యక్తి మల్లయ్యను కులం పేరుతో దూషించడమే కాకుండా, బహిరంగంగా అవమానపరిచాడు. బాధితుడు మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# గంగపుత్ర ఫంక్షనల్ భవనానికి భూమి పూజ

**సూర్య కొత్తపల్లి ;**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఉజ్వల పార్క్ సమీపంలో గల గంగపుత్ర భవనం వద్ద ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గడప కోటేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు నాగుల రాజారం కార్యదర్శి గడప సత్యనారాయణ గడప నరసింహస్వామి ,మనోహర్ నాగుల కనకయ్య, సంజీవరాజు సంధి, జయేందర్ రాశుకట్ల ,అమరేందర్ ,రాజు, సుర సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

**సూర్య చొప్పదండి**

చొప్పదండి పట్టణ కేంద్రానికి చెందిన పలువురు కరీంనగర్ ఇందిరా భవన్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీలో వడ్లూరి సరిత-శ్రీనివాస్ దంపతులు, వడ్లూరి రాజయ్య, సింహాచలం తులసి -ప్రభాకర్ దంపతులు చేరగా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, ముద్దం తిరుపతి గౌడ్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ , మునిగాల చందు, గుంటి స్వరూప, పిట్టల వెంకటేష్, లింగంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం

**సూర్య సారంగాపూర్**



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకమని తహసిల్దార్ వహీదుద్దీన్ అన్నారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో కస్తూరిబా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి స్లొగన్స్ చేశారు.ప్రధాన రహదారిపై మానవహారం చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వహీదుద్దీన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ పరిశీలకులు వడ్డేపల్లి వెంకటేశం,సీనియర్ సహాయకులు ప్రసాద్,గ్రామ పాలన అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**సూర్య కొడిమ్యాల**



16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో కిరణ్ కుమార్,ఎస్?ఐ సందీప్ ఆధ్వర్యంలో కళాశాల నుండి బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి,మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భాస్కర్,ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య,మండల రెవెన్యూ అధికారులు,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్..

**సూర్య మల్యాల**



మల్యాల మండల కేంద్రానికి చెందిన మీస సంధ్య అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ . ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు అనంతరం భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఆయన వెంట పోతారం తాజా మాజీ సింగల్ విండో చైర్మన్ అయిలేని సాగర్ రావు మాజీ ఉపసర్పంచ్ పోతరాజు శ్రీనివాస్ బి ఆర్ ఎస్ నాయకులు దొంతర వేణి శేఖర్ మిట్టపల్లి దశరథం సత్యం శ్రీధర్ ఆదిరెడ్డి అర్జున్ ఆనందం తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన అఖిలభారత పులుల గణన.

**సూర్య మల్యాల**



అఖిలభారత పులుల గణన కార్యక్రమం ఆదివారం తో ముగిసింది. ఆరు రోజులపాటు జరిగిన కార్యక్రమంలో మూడు రోజులు శాకాహార జంతువుల గణన సర్వే నిర్వహించగా, మరో మూడు రోజులు మాంసాహార జంతువుల సర్వే నిర్వహించారు. దానిలో భాగంగా ఆదివారం కొడిమ్యాల రేంజ్ పరిధిలో ఓబులాపూర్ సెక్షన్ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సెక్షన్ అధికారి రత్నమ్మ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలుగుబంటి పాదముద్రలను గుర్తించి న సిబ్బంది దాని సంచారాన్ని నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ వసీముద్దీన్, మహేష్ పాల్గొన్నారు.

# మండలంలోని ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**సూర్య మల్యాల**



జాతీయ ఓటర్ల దినోత్సవంసందర్భంగా మల్యాల మండలంలోని మ్యాడంపల్లి మల్యాల మద్దుట్ల రాజారంతక్కలపల్లి గ్రామంలో ఆదివారంఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ లు గాతం అంజయ్య బోట్ల జయ ప్రసాద్ సంకుర్తి తిరుపతి జి విజయ్ కుమార్ చీకట్ల లత ఆంజనేయులు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువత యువకులు ఓటు కోసం దరఖాస్తు చేసుకొని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు అనంతరం ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు కొక్కెర మల్లేష్ యాదవ్ కటకం వినయ్?.ఎదులాపురం రాజు బక్కశెట్టి శ్రీనివాస్ కందుల వినోద్ అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# "మెడల్ ఆఫ్ మెరిటోరియస్ సర్వీస్" కు ఎంపికైన ఎఎస్ఐ ఆనందం.

## - అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.



**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా పోలీస్ శాఖకు చెందిన స్పెషల్ బ్రాంచ్ ఎఎస్ఐ ఆనందం కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన "మెడల్ ఆఫ్ మెరిటోరియస్ సర్వీస్" కు ఎంపిక కావడం గర్వకారణమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా నిబద్ధతతో, కష్టపడి పనిచేసే పోలీస్ అధికారులకు ఇలాంటి గుర్తింపు లభించడం ఇతర సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 12 మంది పోలీస్ అధికారులకు ఎంఎస్ఎం మెడల్ లభించగా, అందులో జగిత్యాల జిల్లా నుంచి ఎ ఎస్ ఐ ఆనందం ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. ఆనందం 1989 సంవత్సరంలో కానిస్టేబుల్?గా పోలీస్ శాఖలో చేరి, 2012లో హెడ్ కానిస్టేబుల్?గా, 2020లో పదోన్నతి పొందారు. తన సుదీర్ఘ సేవా కాలంలో 2012లో రాష్ట్ర పోలీస్ సేవా పథకం, 2018లో ఉత్తమ సేవా పథకం కు ఎంపికయ్యారు. 37 సంవత్సరాల పాటు ఎలాంటి రిమార్క్ లేకుండా, అంకితభావంతో పోలీస్ శాఖకు చేసిన విశేష సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక మెడల్?కు ఎంపిక చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగాఎ ఎస్ ఐ ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరింత ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# ఓబి రవాణాను చట్టప్రకారం మాత్రమే నిర్వహించాలి

## - బీజేపీ నాయకుడు మొలుమూరి శ్రీనివాస్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఓబి రవాణాను చట్టప్రకారం మాత్రమే నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా బీజేపీ నాయకులు మొలుమూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పన్నూరు సెంటర్ లో ఓబీ మట్టి ని రవాణా చేస్తున్న లారీలను ఆపి బీజేపీ నాయకులు మొలుమూరి శ్రీనివాస్ నిరసన వ్యక్తం చేశారు. ఆర్జీ--3 ఏరియా ఓసిపి--1 ప్రాజెక్ట్ నుంచి అడ్రియాల గని రోడ్డు మీదుగా పన్నూరు సెంటర్ మీదుగా ఓబి మట్టిని అక్రమంగా, అధిక లోడుతో భారీ వాహనాల్లో రవాణా చేయడం జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ ఓబి రవాణా చేస్తూ కార్మికుల, ప్రజల ప్రాణాలను చెలగాటమాడుతున్నారన్నారని, అధికలోడుతో వాహనాలు మట్టిని రవాణా చేస్తుంటే ఆర్టీవో వెహికల్ ఇన్స్పెక్టర్లు, సింగరేణి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ రహదారిపై ప్రతిరోజూ 24 గంటల పాటు భారీ వాహనాలు ఇష్టారాజ్యంగా సంచరిస్తుండటంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమవుతోందని, లక్షల రూపాయల ప్రజాధనం నష్టం జరుగుతున్నా సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రహదారిపై వాటర్ క్యూరింగ్ చేయకపోవడం వల్ల దుమ్ము తీవ్రంగా లేస్తోందని, వెంటనే వాటర్ క్యూరింగ్ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలను కేంద్ర బొగ్గు గని శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. వెంటనే ఈ సమస్య పరిష్కరించకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దొంతుల సురేష్, గుండ శంకరయ్య, బిఎంఎస్ నాయకుడు ఎండి.జానీ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్బంగా ప్రతిజ్ఞ..

### - ఓటు అనే ఆయుధంతో దేశాన్ని మార్చవచ్చు.

### - సర్పంచ్ జ్యోత్స్న....

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ఆదివారం జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా స్థానిక సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న-అరుణ్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18సం" నిండిన ప్రతి ఒక్క యువతి యువకులు అప్లై చేసుకోవాలని అన్నారు ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో దేశాన్ని మార్చే హక్కు భారత రాజ్యాంగం కలిపించింది అని అన్నారు,ఓటు హక్కు ద్వారా మన తలరాత మనమే మార్చుకోవచ్చు అని అన్నారు ఓటును అమ్ముకోవడం నేరం అని అన్నారు,ఓటు కోసం ప్రలోభాలకు గురికావద్దు అన్నారు నిస్వార్థంగా ఉయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ఉప సర్పంచ్ జక్కుల నరేష్, ఏఎంసి వైస్ చైర్మన్ లక్ష్మణ్,వార్డు సభ్యులు భగవంతం,సంజీవ్ గోరె మీయా,నవీన్,మహిళ సంఘం అధ్యక్షురాలు కళ,గ్రామపెద్దలు గడ్డం దేవయ్య, లింబాద్రి,ఎల్లం తిరుపతి దేవయ్య శేఖర్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తమ క్యాంపు కార్యాలయంలో ఆదివారం అవిష్కరించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ చింతల రాజయ్య తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల ఈ నెల30తేదీ నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపల్లి రాజయ్య, ఉపసర్పంచ్ యాగాండ్ల గంగయ్య,ఆలయ ధర్మకర్తలు అవ్వ సాయి క్రిష్ణ, చెన్న వినోద్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాశ శ్రీధర్,ప్రశాంత్,కొమురయ్య, పాకాల నరేష్, సప్ప లింగయ్య, పాదం అంజిత్ తదితరులు పాల్గోన్నారు.



## గర్జనపల్లి గ్రామంలో మహిళలకు ఆటల పోటీలు..

### - పని ఒత్తిడిలో ఉపశమనం కోసం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో శని, ఆది వారాల్లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని మహిళలకు పాటల పోటీలు నిర్వహించారు .కుటుంబ బాధ్యతలతో, పని ఒత్తిడిలో చిన్న చిన్న ఆనందాలను కోల్పో తున్న మహిళలకు ఆటవిడుపుగా ఈ ఆటల పోటీలు ఏర్పాటు చేసినట్లు రాకేష్ గౌడ్ తెలిపారు. గ్రామంలో ఉన్న యువతకు సైతం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇన్నాళ్లు పిల్లల ఆటలను చూసి మురిసిపోయిన తల్లులు, ఉత్సాహంతో ఆటలు ఆడి ఒక్కసారిగా తమ బాల్యాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు. వీరికి గణతంత్ర దినోత్సవం రోజున బహుమతి ప్రధానం చేస్తామని సర్పంచ్ రాకేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోహన్, పాలకవర్గ సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన క్రికెట్ పోటీలు.

**సూర్య మెట్‌పల్లి:-**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. క్రికెట్ పోటీలో విజేతలుగా నిలిచిన జట్టు, రన్నర్ ఆఫ్ గా నిలిచిన జట్టుకు గణతంత్ర దినోత్సవం రోజు బహుమతులు ప్రధానం చేస్తామని క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు తాటికొండ చిరంజీవి, రాజేష్, మోహన్ రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్ లో తెలిపారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు గాజంగి సుదర్శన్, ప్రధాన కార్యదర్శి బండారు జయకృష్ణ, కోశాధికారి చిలువేరి శ్రీనివాస్, ఉపాధ్య క్షులు సామల గోవర్ధన్, లింగారెడ్డి, సునీత్ రావు, గంగాధర్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ లో ఉచిత కంటి వైద్యశిభిరం

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో లక్ష్మీ శ్రీ ఐ కేర్ సెంటర్ లక్సెట్టిపేట, స్థానిక సర్పంచ్ బిళ్లకూరి తిరుపతి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిభిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు.ఈ వైద్యశిభిరాన్ని గ్రామ సర్పంచ్ తిరుపతి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.లక్ష్మీ శ్రీ ఐ కేర్ సెంటర్ సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్లం శ్రీనివాస్, అల్లం జగదీష్, బిళ్లకూరి వేణు,మెరుగు కొమురయ్య, అల్లం శంకరయ్య, సుద్దాల సురేష్, అల్లం శ్రీనివాస్, బిళ్లకూరి బక్కయ్య,బిళ్లకూరి చిన్న సత్తయ్య,డిఓఏలు రాజు,రంజిత్ లు పాల్గోన్నారు.

## వన్యప్రాణుల గణన విజయవంతం

**సూర్య కొడిమ్యాల**




జగిత్యాల జిల్లా కొడిమ్యాల అటవీ రేంజ్ పరిధిలో ఏఐటిఈ--2026 వన్యప్రాణుల గణన సర్వే కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.కొండగట్టు--కొడిమ్యాల రేంజ్? పరిధిలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మొయినోద్దీన్ పర్యవేక్షణలో ఈ సర్వే నిర్వహించబడిందని తెలిపారు.ట్రాన్సెక్ట్ లైన్ 2 కి.మీ,ట్రెయిల్ లైన్ 5 కి.మీ సర్వేల ద్వారా జంతువుల పాదముద్రలు, మలవిసర్జనలు ఆధారంగా శాకాహార,మాంసాహార జంతువుల గణన చేపట్టారని,ఈ సమాచారం వన్యప్రాణుల సంరక్షణ,అటవీ నిర్వహణకు ఉపయోగపడుతుందని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మౌనిక తెలిపారు.ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్,బేస్?క్యాంప్ వాచర్ మహేందర్ సహకారంతో సర్వే విజయవంతంగా పూర్తయిందని తెలిపారు.

## సీఎం సహాయనిది చెక్కు పంపిణీ

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్ నగర్ కు చెందిన వేల్పుల అజయ్ కు సీఎం సహాయనిది చెక్కును కాంగ్రెస్ నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ యూత్ అధ్యక్షులు దావా ప్రభాకర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి దుర్గం అంజయ్య గౌడ్ ,ఆసిఫ్ నగర్ గ్రామ అధ్యక్షులు ఓరుగంటి చంద్రయ్య ,కొత్తపెల్లి మండల కార్యదర్శి గజ్జల కుమార్ ,జుట్టు దేవేందర్, చావలపల్లి లింగయ్య పాల్గొన్నారు.

## ఉత్సవ విగ్రహాలు బహుకరణ

**సూర్య వెల్గటూర్**



వెల్గటూర్ మండలంలోని స్తంభపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వెంకటేశ్వర స్వామి-శ్రీదేవి,భూదేవి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఆదివారం బహుకరించారు. స్తంభపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చల్లూరి రూపరాణి-రామచందర్ గౌడ్,వారి కుటుంబ సభ్యులు డా.శ్రావణ్ గౌడ్-యశోద 30 వేల వ్యయంతో ఉత్సవ విగ్రహాలను అందించారు.ఈ నెల 30వ తేదీ నుండి జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్యాణ మహోత్సవం, రథోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్సవ విగ్రహాలను బహుకరించడం జరిగిందన్నారు.ఆలయ కమిటీ చైర్మన్ చింతల రాజయ్య, ఉపసర్పంచ్ యాగాండ్ల గంగయ్య,కాశ శ్రీధర్, సప్ప లింగయ్య,అవ్వ సాయి క్రిష్ణ, పాదం అంజిత్ తదితరులు పాల్గోన్నారు.

## ధర్మపురిలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**సూర్య ధర్మపురి:**

16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ధర్మపురి మండల తహసిల్దార్ ఏరుకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి కమలాపూర్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని సూచించారు. ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు నినాదాలు చేస్తూ ఓటు ప్రాముఖ్యతపై ప్రజల్లో చైతన్యం నింపారు. అర్హత కలిగిన విద్యార్థులందరూ ఓటరు జాబితాలో చేరేలా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ తిరుపతి, మండల గిర్దావర్ భాస్కర్ రావు, సీనియర్ అసిస్టెంట్ అనిల్, కార్యాలయ సిబ్బంది, గ్రామ పాలనా అధికారులు, బూత్ లెవల్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బొంతుపల్లికి ఎరువుల విక్రయ కేంద్రం మంజూరు

**- అధికారులకు రైతుల కృతజ్ఞతలు**

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం వీణవంక ప్యాక్స్(పిఏసిఎస్) పరిధిలోని బొంతుపల్లి గ్రామానికి నూతనంగా సేల్ పాయింట్ (ఎరువుల విక్రయ కేంద్రం) మంజూరైంది. ఈ సందర్భంగా గ్రామానికి సేల్ పాయింట్ మంజూరు చేయడంలో కీలక పాత్ర పోషించిన సీఈఓ ప్రకాష్ రెడ్డి, ఏడిఏ సునీత, మండల వ్యవసాయ అధికారి (ఏఓ) గణేష్‌లకు గ్రామ రైతుల పక్షాన సర్పంచ్ బావు సంపత్, మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ఖరీఫ్ సీజన్‌లో యూరియా కొరత వల్ల చల్లూరు, రెడ్డిపెల్లి, నర్సింగాపూర్ వంటి ప్రాంతాలకు వెళ్లి రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు గ్రామంలోనే కేంద్రం ఏర్పాటు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సీఈఓ ప్రకాష్ రెడ్డికి విన్నవించగా, ఆయన సానుకూలంగా స్పందించి కేంద్రం మంజూరుకు కృషి చేశారని జితేందర్ రెడ్డి కొనియాడారు. సేల్ పాయింట్‌కు అనుబంధంగా గ్రామంలో త్వరలోనే ప్రభుత్వ సహకారంతో ఒక గోదాం మంజూరు చేయిస్తామని ఈ సందర్భంగా నేతలు హామీ ఇచ్చారు. పదవులతో సంబంధం లేకుండా ప్రజలకు ఉపయోగపడే పనుల్లో ఎల్లప్పుడూ ముందుంటామని చదువు జితేందర్ రెడ్డి స్పష్టం చేశారు. 2017 ఖరీఫ్ సమయంలో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు సీఈఓ ప్రకాష్ రెడ్డి పూర్తి సహకారం అందించారు. ఇప్పుడు సేల్ పాయింట్ ద్వారా ఎరువుల ఇబ్బంది కలగకుండా చూడటం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింహా రెడ్డి, రైతు ప్రతినిధులు బావు నాగయ్య, పొన్నాల లక్ష్మణ్, చదువు గోపాల్ రెడ్డి, తోకల కోమల్ రెడ్డి, గుర్రాల వెంకట కుమార్, సింగారపు మల్లేష్, సిహెచ్ రామకృష్ణ, ఇతర రైతులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన కొమిరెడ్డి

**సూర్య మెట్‌పల్లి**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి లింగ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం సాయంత్రం పట్టణానికి వచ్చిన మహేష్ కుమార్ గౌడ్‌ను లింగ రెడ్డి కలసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నారు.

## సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామపంచాయతీ పరిధిలోని పేద కుటుంబానికి చెందిన తాటికొండ సత్తయ్య-విమల దంపతులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం గన్నవరపు నర్సయ్య ద్వారా తెలుసుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి వారికి ఇంటికి వెళ్లి పలకరించి వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల తో పాటు రూ.1000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దాసరి రమేష్, సిద్ధు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన మంత్రి అడ్లూరి

**సూర్య ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రంలోని స్థానిక చింతామణి చెరువు కట్టపై నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, ఐ-మాస్ స్ట్రీట్ లైటింగ్‌ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.

## ప్రయాణికుల భద్రత పట్ల శ్రద్ధ అవసరం

**-ఎంవిఐ కంచి వేణు**

**సూర్య, హుజురాబాద్**



మోటార్ క్యాబ్, ఆటో డ్రైవర్లు తమ వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికుల భద్రత పట్ల శ్రద్ధ అవసరమని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవం సందర్భంగా మోటార్ క్యాబ్ ఓనర్లు, డ్రైవర్లకు, ఆటో డ్రైవర్స్ కు భద్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ అతివేగం ప్రమాదకరం అని, ముందుగా బయలుదేరి క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ ను గమనించి సహనంతో దాటాలని అన్నారు. ఆటోలో పరిమితి మించి ప్రయాణికులను అనుమతించవద్దని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఇన్సూరెన్స్ రెన్యువల్, ట్యాక్స్, పొల్యూషన్ రికార్డులన్ని బస్సులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రావుకు జాతీయ స్థాయి పురస్కారం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని అహల్య నగర్ కు చెందిన బహుముఖ ప్రజ్ఞాశాలి, గాయకుడు, రచయిత, కళాకారుడు విష్ణుదాస్ గోపాల్ రావు కు తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో జాతీయ స్థాయి నంది పురస్కారం పొందారు. కళారంగానికి, నాటక రంగానికి ఎనలేని సేవలు చేసిన విష్ణుదాస్ గోపాలరావునుతెలుగు వెలుగు సాహితి వేదిక సంస్థ గుర్తించి పురస్కారానికి ఎంపిక చేసింది. కాగా ఆదివారం హన్మకొండ ప్రెస్ క్లబ్ లో హాస్య నటుడు ఆర్ఎస్ నందా, అంతర్ జాతీయ మేజిషన్ సత్య స్వరూప్ లు పురస్కారం అందజేశారు. గతంలో 890 అవార్డులు, అబ్దుల్ కలాం జాతీయ అవార్డు 5, ప్రపంచ రికార్డులు పొంది కరీంనగర్ జిల్లాకే కాకుండా తెలంగాణ కు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందారు. విష్ణుదాసు గోపాల్ రావుకు అవార్డు రావడం పట్ల పలువురు కళాకారులు, మేధావులు హర్షం వ్యక్తం చేశారు. కాగా ఇదే వేదికపై గోపాలరావు సోదరుడు విష్ణుదాస్ సురేందర్ రావు సైతం పురస్కారాన్ని పొందారు.

## జాతీయ హాకీ పోటీలకు హుజురాబాద్ క్రీడాకారులు

**సూర్య హుజురాబాద్**



ఈనెల 27 నుండి జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరగనున్న జాతీయ స్థాయి హాకీ పోటీలకు హుజురాబాద్ కు చెందిన నలుగురు హాకీ క్రీడాకారులు ఎంపికయ్యారు. జనవరి 9,10,11 తేదీలలో వనపర్తి జిల్లాలో జరిగిన 69 రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న నిమ్మటూరి లవణీ ప్రియ,ఈ. రిషిక, సాదుల అభినయ్, కే. చరణ్ లు అత్యంత ప్రతిభ కనబరచడం, జట్టు విజయానికి వీరి నైపుణ్యం తోడు కావడంతో వారిని జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. హుజురాబాద్ కు చెందిన నలుగురు క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు ?తోట రాజేంద్ర ప్రసాద్, హాకీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శి తిరుపతి,గంగిశెట్టి ఉమా మహేశ్వర్, భూసారపు శంకర్, వేముల రవి కుమార్, ఎండి. సజ్జు, సాదుల శ్యాం కుమార్, టి. శ్రీనివాస్, మాటూరి రాజేష్, సాయి కృష్ణ, కాయంకంటి రాజేష్, గుడ్డేలుగుల ప్రదీప్, సబ్బని విక్రం, మోటపోతుల విక్రమ్, వినయ్, వంశీ, విపుల్ బన్ని, రాజ్ కుమార్, మతిన్, మధు తదితరులు అభినందించారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండలం యాదవ యూత్ సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా సుడిగేపు పర్షరాములు, ఉపాధ్యక్షుడిగా గెంటే ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా ధర్నా గంగామల్లయ్య(చింటు)కోశాధికారిగా ముచ్చర్ల శేఖర్ లను ఎన్నుకోవడం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పర్షరాములు మాట్లాడుతూ యూత్ సంఘ అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కొట్టే స్వరూపకి కాంగ్రేస్ టికెట్ ఖరారు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణం 24వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే కొట్టే స్వరూప సదానందంను భారీ మెజార్టీతో గెలిపించి, అభివృద్ధికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి మున్సిపల్ 24 వ వార్డులో రూ. 81 లక్షల రూపాయల యూడీఐఎఫ్ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూకొట్టే స్వరూప సదానందంను, పెద్దపల్లి మున్సిపల్ 24వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొట్టే స్వరూపను 24 వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని తాజా మాజీ కౌన్సిలర్ నూగిళ్ళ మల్లన్నకు సూచించారు. కొట్టే స్వరూపను కౌన్సిలర్ గా గెలిపించాలని, 24 వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పెద్దపల్లి మున్సిపల్ 24 వ వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేస్తామని హామీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 24 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొట్టే స్వరూప మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు, తాజా మాజీ కౌన్సిలర్ నూగిళ్ల మల్లన్న సహకారంతో, తాను మున్సిపల్ కౌన్సిలర్ గా విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. 24వ వార్డు ప్రజలు తనను కౌన్సిలర్ గా గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### కాంట్రాక్టు కార్మికులందరికీ

## కోలిండియా వేతనాలు అమలు చేయాలి

**-కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి వినతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులందరికీ కోలిండియా వేతనాలు అమలు చేయాలని కొత్తగూడెం గెస్ట్ హౌస్‌లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి కి ఆదివారం ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేయడం జరిగింది. కోల్ ఇండియా లో చాలా సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అందజేయడం జరుగుతుందని, కానీ సింగరేణి సంస్థ లో మాత్రం అమలు కావడం లేదని తెలిపారు. కావున సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, చట్టబద్ధ హక్కులు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ, గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే.సీతారామయ్య, సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న, రాష్ట్ర నాయకులు ఎన్.సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## నిలువెత్తు బంగారాన్ని సమర్పిస్తున్న భక్తులు

**సూర్య, వీణవంక**



శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతరను పురస్కరించుకొని భక్తులు గత వారం రోజుల నుండి నిలువెత్తు బంగారాన్ని పంచుతూ షాపుల వద్ద కోలాహలంగా మారాయి. ఈనెల 28 నుండి 31 వరకు జరిగే సమ్మక్క - సారలమ్మ జాతరకు వీణవంక మండల కేంద్రంలో భక్తులు బంగారం (బెల్లం) కొనుగోలు చేయడం జరుగుతుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరను మండలంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకుంటారు. కోరిన కోరికలు తీర్చే సమ్మక్క - సారలమ్మకు బంగారాన్ని సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని ప్రజల అభిప్రాయం.

## ఘనంగా నేషనల్ ఓటర్ దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఆదివారం నేషనల్ ఓటర్ దినోత్సవం సందర్భంగా నర్సింగాపూర్ స్కూల్ ఆవరణంలో ఓటర్ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఓటర్స్ కు ఓటు హక్కు గురించి అవగాహన కలిగించి ఓటర్స్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ సూపర్ వైజర్ శ్రీనివాస్, బిఎల్వోలు, గ్రామ ఓటర్స్ తదితరులు పాల్గొన్నారు.